**ప్రజల మాట ప్రగతి బాట**

**మల్కాజిగిరి నియోజకవర్గం**



మల్కాజిగిరి చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

## దివ్యాంగుల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్

మల్కాజిగిరి, అక్టోబర్ 16: దివ్యాంగుల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్ అని మల్కాజిగిరి పట్టణ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుల్తాన్ రమేశ్ అన్నారు. సోమవారం దివ్యాంగుల పెన్షన్‌లను రూ.4,016 నుంచి దశలవారీగా రూ.6,016వరకు పెంచనున్నట్లు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో పెట్టడంతో దివ్యాంగులు మల్కాజిగిరి చౌరస్తాలో సీం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల మ్యానిఫెస్టోలో దివ్యాంగుల పెన్షన్‌లను పెంచుతామని హామీ ఇవ్వడం హర్షణీయమని అన్నారు. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాసిన్ అహ్మద్, ఈశ్వరయ్య, రజక్‌అలీ, సతీష్, రవి, వెంకటయ్య, వీరప్ప, దశరథ్, నర్సింహ, శ్రీనివాస్, మోజస్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం..



మౌలాలి డివిజన్ కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేత అమీనుద్దీన్

మల్కాజిగిరి, అక్టోబర్ 16: బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మల్కాజిగిరి సర్కిల్ పార్టీ నాయకుడు అమీనుద్దీన్ అన్నారు. సోమవారం మౌలాలి డివిజన్ పార్టీ నాయకుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోని ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రచారం చేస్తామని అన్నారు. పేదల సంక్షేమానికి సీం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని అన్నారు. మైనారిటీల సంక్షేమానికి రెసిడెన్షియల్ స్కూల్స్, ఆడ బిడ్డల పెండ్లికి షాదీముబారక్ పథకంలో ప్రస్తుతం రూ.1,00116 ఆర్థిక సహాయం చేస్తున్నారని, ఎన్నికల తర్వాత రూ.2,00,116 ఆర్థిక సహాయం చేయనున్నారని అన్నారు. పార్టీ క్యాడర్ పటిష్టంగా ఉందని, పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు తథ్యమని అమీనుద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జోగు శ్రీనివాస్, ఉషశ్రీ, అదినారాయణ, సంతోష్‌నాయుడు, జీ శైలేందర్, సంతోష్‌గుప్తా, మహేశ్‌గౌడ్, దినేశ్, రాణిగౌడ్, ఫర్వీన్ బేగం, మసూద్, హకీమ్, తదితరులు పాల్గొన్నారు.

### సొంత ఇంటికల నెరవేరింది..

నేరేడ్‌మెట్, అక్టోబర్ 16: మేము కొన్నేండ్ల నుంచి అద్దె ఇంట్లో ఉంటున్నాం. మాకు రాంపల్లిలో ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయడంతో ఆనందంగా ఉంది. సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. మాకు డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇప్పించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ కావాలి. **– భవానీ, లబ్ధిదారు, నేరేడ్‌మెట్**

### ఆనందంగా ఉంది..



మేము కొన్నేండ్ల నుంచి అద్దె ఇంట్లో ఉంటున్నాం. మాకు అహ్మద్‌గూడలో ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయడం మాకెంతో ఆనందంగా ఉంది. కేసీఆర్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. మాకు డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇప్పించిన ఎమ్మెల్యేకు, మంత్రి కేటీఆర్ సార్‌కు మా కుటుంబ సభ్యులందరం ఎంతో రుణపడి ఉంటాం. మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీనే అధికారంలోకి రావాలి. **– శేషు కుమారి, లబ్ధిదారు**

# సీఎం కేసీఆర్ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక

నేరేడ్‌మెట్, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నేరేడ్‌మెట్ శ్రీకాలనీలోని పార్టీ కార్యాలయంలో గౌతంనగర్ డివిజన్ అయ్యన్‌నగర్‌కు చెందిన వివిధ పార్టీ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు మరిన్ని ప్రయోజనాలను కలుగజేస్తూ బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెసోన్టు విడుదల చేయడంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు వాటికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో కృష్ణగౌడ్, సిద్ధు, రాములు, పరమేశ్, నర్సింగ్, లక్ష్మణ్, రాంచందర్, కాటం రాజు, నర్సింగ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



వివిధ పార్టీల నేతలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

# ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి..

**మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, అక్టోబర్ 16: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్.. బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేశారని పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్కాజిగిరి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్‌తో కలసి వెస్ట్ శ్రీకృష్ణానగర్, బలరాంనగర్ కాలనీల్లో జరిగిన సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం గౌతంనగర్ డివిజన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజక వర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషిచేస్తామని అన్నారు. ప్రస్తుతం మారుతున్న రాజకీయ నేపథ్యంలో ప్రజలు, బీఆర్‌ఎస్ నాయకులు పార్టీతోనే ఉన్నారని అన్నారు. మ్యానిఫెస్టోలో పేద కుటుంబాలకు సన్న బియ్యం, తెల్లకార్డు ఉన్న పేద కుటుంబానికి రూ.5లక్షల జీవిత బీమా, దివ్యాంగులకు రూ.6,016పెన్షన్, వంట గ్యాస్ రూ400లకే సరఫరా, సౌభాగ్యలక్ష్మి అర్హులైన పేద మహిళలకు నెలనెలా రూ.3వేల జీవన భృతి, పేదలకు ఇండ్ల స్థలాలు, అరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15లక్షలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు సొంత భవనాలు, మైనారిటీల సంక్షేమం కోసం రెసిడెన్షియల్ కాలేజీలను ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాం గులకు నెలనెలా పింఛన్‌లు అందజేస్తున్నారని అన్నారు. ఇప్పటికే దళితబంధు పథకంలో నియోజకవర్గంలోని 100మందికి ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున స్వయం ఉపాధి కోసం యూనిట్లను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిస్థితులను నాయకులు గుర్తించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, కిషోర్‌సింగ్, వెంకట్‌రెడ్డి, కుమార్, సుధాకర్ గౌడ్, వెంకటేశ్, శ్రీనివాస్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి డివిజన్, వెస్ట్ శ్రీకృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి డివిజన్‌లో మహిళా సభ్యులతో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్ రెడ్డి



బలరాంనగర్ కాలనీలో జరిగిన సమావేశంలో మర్రి రాజశేఖర్ రెడ్డి, తదితరులు



మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మహిళా నేత



గౌతంనగర్‌లో శ్రీ ఉమాదేవి అలంకరణలో అమ్మవారు



సైనిక్‌పురి శృంగేరి శంకర మఠంలో..

### భక్తిశ్రద్ధలతో నవరాత్రోత్సవాలు..

గౌతంనగర్ డివిజన్, వాణినగర్‌లోని శ్రీ విజయ వినాయక స్వామి దేవాలయంలో అమ్మవారు సోమవారం ఉమాదేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సైనిక్‌పురి శృంగేరి శంకర మఠంలో శరన్నవరాత్రుల్లో భాగంగా శారదాంబ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.
***– నేరేడ్‌మెట్, అక్టోబర్ 16***

### పోలీసులకు సహకరించాలి..

మల్కాజిగిరి, అక్టోబర్ 16: ప్రజలు పోలీసులకు సహకరించాలని అల్వాల్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ కిషోర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవా రం మెయిన్ రోడ్లలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ .. ఎన్నికల వేల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని తెలియజేయాలని అన్నారు. లైసెన్స్ ఆయుధాలను పోలీస్ స్టేషన్‌లో డిపాజిట్ చేయాలని ఆయన సూచించారు.